సాక్షి
పార్వతీపురం మన్యం

శనివారం। 13 । జనవరి । 2024



వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

- IIలో

వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌లు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని కలెక్టర్ నిషాంత్ కుమార్ అన్నారు.



నేడు ఆర్థికశాఖ మంత్రి రాక?

సాలూరు: పాచిపెంట మండలం పణుకువలస గ్రామానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతా రామన్ శనివారం వస్తారన్న సమాచారంతో అధి కారులు ఏర్పాట్లు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.

సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి ప్లస్ గ్రేడ్


సాలూరు: పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) బి ప్లస్ గ్రేడ్ ప్రకటించింది. కళాశాలను నాక్ బృందం ఇటీవల పరిశీలించింది. విద్యా బోధన, నదుపాయాలు చూసి గుర్తింపునిచ్చినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీనివాసమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పచ్చని కొండల్లో.. ప్రగతి పవనాలు

ఒకప్పుడు డోలీ మోతలు..అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో రోడ్లు.. వైద్యం కోసం వ్యయప్రయాసలు.. ఉపాధి కోసం వలసలు.. కలిసిరాని వ్యవసాయం.. ఇదీ ఉమ్మడి విజయనగరం జిల్లాలో పార్వతీపురం మన్యం ప్రాంత పరిస్థితి. ఈ దుస్థితిని మార్చడానికి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా పెద్దగెడ్డ రిజర్వాయర్, జంఝావతి రబ్బర్ డ్యామ్ నిర్మాణంతో పాటు తోటపల్లి ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టారు. తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదు. మళ్లీ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంత దశాదిశా మారిపోయాయి. జిల్లాల పునర్విభజనలో కొత్తగా పార్వతీపురం మన్యం జిల్లాను ఏర్పాటుచేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని సాలూరు, పార్వతీపురం, కురుపాం అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతాలతో పాటు శ్రీకాకుళం జిల్లా నుంచి పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతం చేరింది. జిల్లా ఆవిర్భవించిన 20 నెలల కాలంలోనే అభివృద్ధిలో ఎంతో పురోగతి కనిపిస్తోంది. విద్య, వైద్యం, రహదారులు తదితర మౌలిక సౌకర్యాలు మెరుగుపడ్డాయి. పచ్చని కొండల్లో ప్రగతి పవనాలు వీస్తున్నాయి.

– అల్లు సూరిబాబు,
సాక్షి ప్రతినిధి, విజయనగరం

- మన్యం...సుందరవనం
- మారుతున్న భవిష్యత్తు చిత్రం
- ఆవిర్భవించిన ఇరవై నెలల్లోనే ప్రగతివైపు వడివడిగా అడుగులు
- సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశించిన లక్ష్యం దిశగా పయనం
- రూ.64.25 కోట్లతో పార్వతీపురంలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.600 కోట్ల కేటాయింపు
- సీతంపేటలో రూ.51 కోట్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి
- 30 బెడ్స్ సీహెచ్‌సీ వంద పడకల ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్
- రూ.190 కోట్లతో కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం
- జిల్లాకేంద్రంలో రూ.40 లక్షలతో పార్కుల అభివృద్ధి



సుదరంగా తయారైన పార్వతీపురం ప్రధాన రహదారి

జిల్లా కేంద్రమైన పార్వతీపురం అభివృద్ధికి నిధుల వరద

- పార్కుల అభివృద్ధి: రూ.40 లక్షలు
- రహదారుల అభివృద్ధికి: రూ.2 కోట్లు
- మల్టీస్పెషాల్టీ ఆస్పత్రి నిర్మాణం: రూ.64.25 కోట్లు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీ: రూ.600 కోట్లు
- పట్టణ పరిశుభ్రతకు: 10 క్లాప్ వాహనాలు

ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యం..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	37
అందుబాటులో ఉన్న వైద్యులు:	74 మంది
యూపీహెచ్‌సీలు:	5
అందుబాటులో ఉన్న వైద్యుల సంఖ్య:	5గురు
సీహెచ్‌సీలు:	3
108 వాహనాలు:	17
తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లు:	16
104 వాహనాలు:	29
ఏఎన్‌ఎంలు:	669
బర్త్ వెయిటింగ్ హోమ్స్:	3
జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లు:	292
ప్రయోజనం పొందినవారు:	1,29,191



నిర్మాణంలో ఉన్న సీతంపేట మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి

సంక్షేమంలో మేటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

పేదలందరికీ ఇళ్లు...

మొత్తం మంజూరైన ఇళ్లు:	34,448
నిర్మాణం పూర్తయినవి:	13,626

గడప గడపకు మన ప్రభుత్వంలో పనులు...

ప్రతిపాదిత పనులు :	1,766
అంచనా వ్యయం:	రూ.44.73 కోట్లు
పూర్తయినవి:	353
పురోగతిలో ఉన్నవి:	1,413

ప్రాధాన్యతా భవనాల నిర్మాణం...

గ్రామ సచివాలయాలు:	311
రైతుభరోసా కేంద్రాలు:	301
వైఎస్సార్ హెల్త్ సెంటర్లు:	192
డిజిటల్ లైబ్రరీలు:	85 (మంజూరు)
బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు:	19 (మంజూరు)



సుందరంగా ముస్తాబైన పెదబోరబంద గ్రామ సచివాలయం

‘గిరి’జన ప్రగతికి దిక్సూచి...



చినమేడపల్లిలో గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

ఏపీ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సీటీయూఏపీ) సొంత భవనాల నిర్మాణ పనులకు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గత ఏడాది ఆగస్టు 25న భూమిపూజ చేశారు. గిరిజన ప్రాంతానికి చేరువగా, గిరిజన ప్రగతికి దిక్సూచిగా సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మెంటాడ మండలం చినమేడపల్లి, విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం పరిధిలోని దత్తిరాజేరు మండలం మర్రివలస గ్రామాల సరిహద్దులో దీన్ని నిర్మిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 2014వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి మంజూరు చేసిన ఈ కేంద్రీయ విద్యాసంస్థ కోసం 2019 ఏప్రిల్ వరకూ అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం ఏమీ చేయలేక చేతులెత్తేసింది. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే విజయనగరం పట్టణ శివారు కొండకరకాం వద్దనున్న ఆంధ్రా విశ్వవిద్యాలయం పీజీ క్యాంపస్ భవనంలో 2019 ఆగస్టు 5న సీటీయూఏపీ తరగతులు ప్రారంభమయ్యాయి.

సీటీయూఏపీ కోసం ఏపీ బడ్జెట్‌లో కేటాయింపు: రూ.**834.83** కోట్లు
కేటాయించిన భూమి: **519.03** ఎకరాలు
నిర్మాణం పూర్తి చేయడానికి లక్ష్యం: **42** నెలలు
మౌలిక వసతుల కల్పనకు కేటాయింపు: రూ. **23.60** కోట్లు

సాలూరులో ప్రగతి వెలుగులు...

- సాలూరు పట్టణంలో రూ.4.30 కోట్ల అంచనా వ్యయంతో మోడల్ పోలీస్టేషన్ నిర్మాణం
- పాచిపెంట మండలంలో పెద్ద గెడ్డ జలాశయం రూ.28.02 కోట్ల జైకా నిధులతో అభివృద్ధి
- మక్కువ మండలంలోని వెంగళరాయసాగర్ జలాశయానికి రూ.63 కోట్లు, మెంటాడ మండలంలోని ఆంధ్ర జలాశయానికి రూ.3 కోట్ల ఖర్చుతో సాగునీటి ఇబ్బందుల పరిష్కారం
- సాలూరు పట్టణంలో రూ.38 కోట్లతో బైపాస్ నిర్మాణం
- తాగునీటి సరఫరా మెరుగుకు రూ.68.98 కోట్లు వ్యయం
- ఆర్అండ్‌బీ విభాగంలో రూ.152.5 కోట్లతో 55 రోడ్ల పనులు, గిరిజన ఇంజినీరింగ్ విభాగంలో రూ.153.37 కోట్లతో 536 నిర్మాణ పనులు, పంచాయతీరాజ్ విభాగంలో రూ.87.10 కోట్లతో 2,720 నిర్మాణ పనులు పూర్తి
- రూ.113.95 కోట్లతో ఇరిగేషన్ వర్క్‌లు



మన్యంలో 4జి టవర్లు...

- జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషితో మన్యం ప్రజలకు సిగ్నల్ సమస్యలు దూరమయ్యాయి.
- సెల్‌ఫోన్ సిగ్నల్ వచ్చిన గ్రామాలు: 190
- నిర్మాణం పూర్తయిన టవర్లు: 73
- నిర్మాణంలో ఉన్న టవర్లు: 47

జిల్లాలో సంక్షేమం ఇలా...

పథకం	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి
రైతు భరోసా ఆర్థిక సాయం	1,45,954	రూ.856.37కోట్లు
ఆక్వా రైతుల సంక్షేమం	4,322	రూ.2.73 కోట్లు
జగనన్న అమ్మ ఒడి	83,733	రూ.493.28 కోట్లు
వైఎస్సార్ చేయూత	77,995	రూ.523.64 కోట్లు
వైఎస్సార్ ఆసరా	1,88,072	రూ.282.79 కోట్లు
వైఎస్సార్ పింఛన్ కానుక	1,45,291	రూ.491.89 కోట్లు
నవరత్నాలు–పేదలకు ఇళ్లు	34,448	రూ.306.61 కోట్లు
జగనన్న విద్యాదీవెన	20,306	రూ.23.42 కోట్లు
జగనన్న వసతిదీవెన	17,172	రూ.15.84 కోట్లు
వైఎస్సార్ కళ్యాణమస్తు	1700	రూ.11.84 కోట్లు

అభివృద్ధి దిశగా పాలకొండ



బత్తిలి మోడల్ పోలీస్‌స్టేషన్

- రూ.5 కోట్లతో వీరఘట్టం రహదారి విస్తరణ
- భామిని మండలంలో ఒడిశా సరిహద్దు ప్రాంతమైన బత్తిలి వద్ద రూ.4.25 కోట్లతో జిల్లాలోనే ప్రథమ మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం
- వంశధార ప్రధాన ప్రాజెక్టు పిల్ల కాలువల ద్వారా సాగునీరు అందించేందుకు నిధుల మంజూరు.



పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్

రహదారుల నిర్మాణం...

విభాగం	పనుల సంఖ్య	అంచనా వ్యయం (రూ.కోట్లలో)	రోడ్ల పొడవు (కి.మీ)
పంచాయతీరాజ్	231	రూ.533.20 కోట్లు	738.558
గిరిజన సంక్షేమం	760	రూ.551.71 కోట్లు	858.62
ఆర్ అండ్ బీ	14	రూ.184.72 కోట్లు	90.23



అందుబాటులో వైద్యం

అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అవసరమైనా, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకోసమైనా ఒకప్పుడు విశాఖపట్నంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులకు పరుగు పెట్టాల్సిందే. వ్యయప్రయాసలకోర్చి వెళ్లినా మార్గమధ్యంలో నే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అప్పట్లో తరచుగా చోటుచేసుకునేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టితో ఇక్కడ ప్రభుత్వ వైద్య సేవలను ఎంతో మెరుగుపరిచారు.

- పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.600 కోట్లు మంజూరు
- రూ.64.25 కోట్లతో పార్వతీపురంలో సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం
- సాలూరులో ఇప్పటికే ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ని రూ.17 కోట్లతో ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి
- సాలూరు నియోజకవర్గంలో కొత్తగా ఐదు ప్రాథమిక వైద్యకేంద్రాల నిర్మాణం
- రూ.51 కోట్ల వ్యయంతో సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం
- సీతంపేటలో ఇప్పటికే ఉన్న 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ని రూ.20 కోట్ల వ్యయంతో వంద పడకల ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్

కురుపాంలో అభివృద్ధి వెలుగులు

- గిరిజన విద్యార్థుల ప్రయోజనం కోసం కురుపాంలో 105 ఎకరాల విస్తీర్ణంలో రూ.190 కోట్ల నిధులతో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం
- రూ.44.9 కోట్లతో రావాడ వట్టిగెడ్డ అభివృద్ధి
- రూ.12 కోట్లతో సామాజిక ఆస్పత్రుల్లో అదనపు భవనాల నిర్మాణం
- రూ.143 కోట్లతో తాగునీటి సౌకర్యం
- ఆర్అండ్‌బీ విభాగంలో రూ.11.5 కోట్లతో 23 రోడ్లు, గిరిజన ఇంజినీరింగ్ విభాగంలో రూ.28 కోట్లతో 21 రోడ్లు, పంచాయతీరాజ్ విభాగంలో రూ.82.5 కోట్లతో 21 రోడ్ల నిర్మాణం
- నాడు–నేడులో రూ.4.9 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి
- తోటపల్లి దేవస్థానం అభివృద్ధి రూ.80 లక్షల ఖర్చు
- రూ.12 కోట్లతో కురుపాం ఏకలవ్య మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి
- రూ.8.7 కోట్లతో కురుపాం గురుకుల పాఠశాల అదనపు భవన నిర్మాణం



నిర్మాణంలో ఉన్న కురుపాం గిరిజన ఇంజినీరింగ్ కళాశాల



సన్యాసిరాజు స్మారక పార్కు

జిల్లా కేంద్రానికి సొబగులు

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రమైన పార్వతీపురం పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం సంకల్పించింది.

- సన్యాసిరాజు స్మారక పార్కు రూ.40లక్షలతో అభివృద్ధి
- పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు, విద్యార్థులకు సంబంధించి క్రీడలకు ఉపయోగపడేలా అభివృద్ధి
- కొత్తవలస శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం క్రీడా సౌకర్యాలతో రూపురేఖల మార్పు
- అమృత్ సరోవర్ పథకం ద్వారా చెరువుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం
- పాతబస్టాండ్ నుంచి ఫ్లైఓవర్ వరకూ రూ. 2 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణం

క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత



మృతుని కుటుంబానికి చెక్కు అందజేస్తున్న జూ అధికారులు

దత్తిరాజేరు: విశాఖ జూలో విధి నిర్వహణలో ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి బి.నగేష్ ఎలుగుబంటి దాడిలో గత ఏడాది నవంబర్ 27న మృతిచెందడంతో ఆయన కుటుంబానికి రూ.10లక్షల చెక్కును క్యూరేటర్ సాలరియా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం జూకు మృతుడి కుటుంబసభ్యులను పిలిపించి మృతుడి తండ్రి తవుడుకు చెక్కుతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు, మృతుని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై పాపారావు

బలిజిపేట: బలిజిపేట గ్రామానికి చెందిన జి.వెంకటరమణ(35) స్నానానికి వెళ్లి చెరువులో జారిపడి మృతి చెందాడని ఎస్సై పాపారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వెంకటరమణ, స్నేహితుడు సాయిరాంలు ఉదయం గ్రామ సమీపంలో ఉన్న నైరేడు కోనేరుకు వెళ్లారు. సాయిరాం చెరువుగట్టుపై కూర్చుని ఉండగా వెంకటరమణ స్నానం నిమిత్తం చెరువులో దిగి ఒక్కసారిగా జారిపోయాడు. ఈత రాకపోవడం, లోతు ఎక్కువగా ఉండడంతో నీళ్లు తాగేశాడు. ఇంతలో గట్టుమీద ఉన్న సాయిరాం కేకలు వేయడంతో కొందరు వచ్చి వెంకటరమణను చెరువులో నుంచి బయటకు తీసి బలిజిపేట పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. భార్య ఆరుద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

సాయం చేయడంలోనే సంతృప్తి

విజయనగరం ఫోర్ట్: పేదలకు చేయూతనివ్వడంలోనే సంతృప్తి ఉందని వ్యాపారవేత్త మార్కండేయులు అన్నారు. శుక్రవారం స్థానిక కణపాక అగురవీధిలో 100 మంది పేదలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్తురు చంద్రశేఖర్, అరసాడ అప్పలస్వామి, వీర్ని తులసీరామ్, కొండ్రు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹100	₹170	₹180

వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

- మహిళాసంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలి: కలెక్టర్
- త్వరలో గుమ్మలక్ష్మీపురంలో మార్ట్ ఏర్పాటు: డీఆర్‌డీఏ పీడీ



వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్



మహిళా మార్ట్‌లో సరుకులు కొనుగోలు చేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్



క్యాష్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

వీరఘట్టం: వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్‌లు అందరికీ అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని, మహిళా సంఘాలు ఆర్థిక స్వావలంబన సాధించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆకాంక్షించారు. ఇటీవల వీరఘట్టంలో డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ మహిళా మార్ట్‌ను కలెక్టర్ నిశాంత్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ఉన్న ఈ షాపును మహిళా సంఘాలు నిర్వహిస్తుండడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అన్నీ బ్రాండెండ్ వస్తువులతో పాటు సామాన్యులకు కావాల్సిన నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉండడాన్ని గమనించారు. మార్కెట్ ధరల కంటే తక్కువకే నిత్యావసర సరుకులు లభిస్తుండడంతో సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు బలోపేతమయ్యాయని చెప్పడానికి ఈ మార్ట్ ఏర్పాటు ఒక నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఈ మహిళా మార్ట్‌ను అందరూ ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం తన ఇంటికి కావాల్సిన సరుకులను కలెక్టర్ నిశాంత్ కుమార్ కొనుగోలు చేశారు. ఈ మార్ట్‌ను సక్రమంగా నిర్వహించాలని మహిళా సంఘాలకు కలెక్టర్ సూచించారు.

త్వరలో గుమ్మలక్ష్మీపురంలో మార్ట్

గుమ్మలక్ష్మీపురంలో వైఎస్సార్ చేయూత మహిళా మార్ట్ త్వరలో ఏర్పాటు చేస్తామని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ కలెక్టర్‌కు తెలిపారు. మండలంలోని 1756 డ్వాక్రా సంఘాల్లో ఉన్న 19,316 మంది మహిళా సభ్యుల నుంచి రూ.30 లక్షల మూలధనాన్ని సేకరించి వ్యాపారాన్ని ప్రారంభించామని పీడీ తెలిపారు. ఈ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు ఎక్కువగా లభిస్తున్నందున కొద్ది రోజుల్లో అటవీ ఉత్పత్తుల ఫలసాయాన్ని కూడా మార్కెటింగ్ చేస్తామన్నారు.

వ్యాపార కేంద్రంగా వీరఘట్టం

త్వరలో వీరఘట్టం పట్టణం గొప్ప వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. కలెక్టర్ ప్రారంభించిన వైఎస్సార్ చేయూత మహిళామార్ట్‌లో క్యాష్ కౌంటర్‌ను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ప్రారంభించారు. అన్నీ బ్రాండెండ్ సరుకులు ఇక్కడ లభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వీరఘట్టం మండల ప్రజలు ఈమార్ట్‌ను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, తహసీల్దార్ చందక సత్యనారాయణ, ఎంపీడీఓ డి.శ్వేత, పీఏసీఎస్ అధ్యక్షుడు కర్రి గోవిందరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రి లీలాప్రసాదరావు, ఏపీఎం శివున్నాయుడు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పి.సుజాత,మార్ట్ అధ్యక్షురాలు పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ఇంతవరకు జరిగిన పనులు ఇలా..

నియోజకవర్గం	మంజూరైన పనులు	నిధులు (లక్షల్లో)	పూర్తయిన పనులు	వెచ్చించిన నిధులు (లక్షల్లో)	పురోగతిలో ఉన్న పనులు
పార్వతీపురం	308	రూ.1072	78	రూ.242	36
సాలూరు	399	రూ.959	78	రూ.152	37
కురుపాం	789	రూ.1791	123	రూ.212	122
పాలకొండ	270	రూ. 652	74	రూ.131	73

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో మంజూరైన గడపగడపకు మన ప్రభుత్వం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఎంవీఆర్. కృష్ణాజీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 1766 పనులకు గాను రూ.44.75 కోట్లు అంచనా వ్యయంతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అందులో 353 పనులు పూర్తికాగా, మరో 351 పనులు వివిధ దశలలో ఉన్నాయని, ఇంతవరకు రూ.7.37కోట్లు మాత్రమే వెచ్చించారని, కాంట్రాక్టర్లకు చెల్లింపులు కూడా జరిగాయని చెప్పారు. ప్రస్తుతం పనులు నిర్వహించేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని, నిధులు కూడా పుష్కలంగా ఉన్నాయి కావున కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేయాలని కోరారు. పనులు త్వరితగతిన పూర్తిచేసేలా స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సహకరించాలన్నారు.

22న శ్రీరామ భక్తుల శోభాయాత్ర

- కరపత్రాలు ఆవిష్కరించిన ఈఓ కిశోర్‌కుమార్



శోభాయాత్ర కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఈఓ కిశోర్ కుమార్ తదితరులు

నెల్లిమర్ల రూరల్: అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న శ్రీరామభక్తులు శోభాయాత్ర నిర్వహించనున్నారు. రామభద్రపురంలో శోభాయాత్ర ప్రారంభమై గజపతినగరం, విజయనగరం మీదుగా రామతీర్థం దేవస్థానం వరకు సుమారు 600 మంది భక్తులతో శోభాయాత్ర జరగనుంది. ఈ సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలోని శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఈఓ కిశోర్ కుమార్ శ్రీరామభక్తుల శోభాయాత్ర కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. శోభాయాత్ర నిర్వాహక కమిటీ ప్రతినిధి సత్యనారాయణ, రామతీర్థం సేవాపరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతిప్రసాద్ మాట్లాడుతూ..రామభద్రపురం మండలంలోని దుప్పలపూడి గ్రామానికి చెందిన గురుస్వామి బర్ల రామారావు ఆధ్వర్యంలో 600 మంది భక్తులతో శోభాయాత్ర జరుగుతుందన్నారు. విజయనగరంలోని కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు మీదుగా శోభాయాత్ర నిర్వహించి రామతీర్థం చేరుకుంటారని తెలిపారు. అనంతరం రామతీర్థం కల్యాణ వేదిక వద్ద భారీ అన్నసమారాధన జరిపిస్తామని, భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామతీర్థం ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీనివాసరావు, సత్యం, ధర్మ రక్షా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, అర్చకులు సాయిరామాచార్యులు, మల్లికార్జున శర్మ, సిబ్బంది రామారావు, తులసి, ధవళ లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఘనంగా జేఎన్‌టీయూ జీవీ వ్యవస్థాపక దినోత్సవం

విజయనగరం అర్బన్: పట్టణంలోని జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా జరిగింది. తొలుత ఏపీఐటీఏ, డిజిటల్ మానిటరింగ్ సెల్, డిజిటల్ హబ్ సెంటర్స్‌ను యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య ప్రారంభించి, యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సీఈఓ డీవీరామకోటిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో జేఎన్‌టీయూ జీవీ బ్రాండెడ్ యూనివర్సిటీగా మార్పు చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.గురునాథ్, యూనివర్సిటీ అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు, డాక్టర్ బి.అరుంధతి, పి.రాజేష్, డి.వెంకట్రావు, ఆర్.రజని, యూనివర్సిటీ డైరెక్టర్లు కె.బాబులు, కేసీబీరావు, డి.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరాజు గోపాలకృష్ణ మృతి తీరనిలోటు

విజయనగరం టౌన్: విజయభావన సాహితీ సంస్థ అధ్యక్షుడు దేవరాజు గోపాలకృష్ణ మృతి సాహితీరంగానికి తీరనిలోటని వివిధ సాహితీ సంస్థలు శుక్రవారం పలు ప్రకటనల్లో తెలిపాయి. ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా, కౌముదీ పరిషత్, వాగ్దేవి సమారాధనం, గాంధీ స్మారకనిధి, తదితర సంస్థల్లో ఎనలేని సేవలందించారని విజయభావన సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. గోపాలరావు తెలిపారు. ఆయన మృతి పట్ల పట్టణ ప్రముఖులు ధవళ సర్వేశ్వరరావు, రవి, డాక్టర్ ఎ.రాఘవరావు, చాగంటి కొండలరావు, ధన్వాడ సుధాకర్, మోదేకుర్తి శ్రీనివాసరావు, టి.మహేశ్వరరావు, ఎన్‌కే.బాబు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రక్తదానానికి ముందుకు రావాలి

- మాతృభూమి సేవా సంఘ అధ్యక్షుడు చిరంజీవి

విజయనగరం ఫోర్ట్: రక్తదానానికి యువత ముందుకు రావాలని మాతృభూమి సేవా సంఘ అధ్యక్షుడు గద్దె చిరంజీవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యూత్ హాస్టల్‌లో మాతృభూమి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా యువత భావించాలన్నారు. నిరంతరం రక్తదాన శిబిరాలు నిర్వహించడం వల్ల రక్తం కొరతను అధిగమించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో రామునాయుడు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

700 సారా ప్యాకెట్ల స్వాధీనం

పాచిపెంట: ఇద్దరు వ్యక్తుల నుంచి 700 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై ముసలయ్య తెలిపారు. మక్కువ మండలం ఎస్ పెద్దవలస గ్రామానికి చెందిన కలికోట చందు, వెలగడ జంపయ్యలు సారా తరలిస్తుండగా పట్టుబడ్డారని, వారి నుంచి 700 ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

ఈనెల 15న స్పందన రద్దు

పార్వతీపురం: ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈనెల 15న సంక్రాంతి పండగ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినందున స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అర్జీదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



ఆకట్టుకున్న రంగవల్లులు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన రామనారాయణం ప్రాంగణంలో సంక్రాంతి నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో సుమారు వంద మంది మహిళలు పాల్గొని తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. విజేతలుగా నిలిచిన కె.అరుణ, జె.జ్ఞానప్రసూన, సీహెచ్.కవితలకు ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం పద్మశ్రీ బహుమతులను అందజేశారు.

భార్యను హత్య చేసిన భర్త



లక్ష్మి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు



లక్ష్మి (ఫైల్)

గుర్ల: మద్యానికి బానిసయ్యావని, కుటుంబం ఆర్థికంగా నాశనం అవుతోందని మందలించిన భార్యను మద్యంమత్తులో ఉన్న భర్త కర్రతో కొట్టి హత్యకు పాల్పడ్డాడు. గుర్ల మండలంలోని కొండగంద్రేడులో గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై చీపురుపల్లి సీఐ ఉపేంద్ర తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొండగంద్రేడుకు చెందిన మునకాల సత్యం, లక్ష్మి(45) భార్యభర్తలు. సమారు 20 ఏళ్ల పాటు సుఖసంతోషాలతో జీవనం సాగించేవారు. అయితే గడిచిన ఐదేళ్లుగా సత్యం మద్యానికి బానిసయ్యాడు. కుటుంబసభ్యులు సంపాదించిన నగదు మొత్తం మద్యానికి ఖర్చు చేయడంతో పాటు గ్రామంలో సుమారు రూ.15 లక్షలు అప్పులు చేశాడు. మద్యం తాగి ఇంటికి వచ్చిన ప్రతిసారీ భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగేది. రోజులాగానే లక్ష్మి గురువారం సాయంత్రం వారి కళ్లం వద్ద ఆవుకు పాలు పితుకుతున్న సమయంలో తాగివచ్చిన భర్తతో వాగ్వాదానికి దిగింది. ఆ సమయంలో కోపోద్రిక్తుడైన సత్యం భార్య తలపై పెద్దకర్రతో కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గుర్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉపేంద్ర తెలిపారు. మృతిచెందిన లక్ష్మికి డిగ్రీ చదువుతున్న కొడుకు గణేష్, వివాహమైన కుమార్తె జ్యోతి ఉన్నారు. హత్యకు పాల్పడిన భర్త సత్యం పరారీలో ఉన్నాడు.

నెలాఖరులోగా 2112 టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు

- ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్
- సారిపల్లి, సోనియానగర్‌లలో పర్యటన



టిడ్కో గృహ సముదాయాల్లో వసతుల కల్పనపై అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 1.50 లక్షల టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపడుతున్నామని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ మేరకు విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదలకోసం సారిపల్లి, సోనియానగర్ ప్రాంతాల్లో నిర్మించిన గృహ సముదాయాలను సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి నెలాఖరులోగా సారిపల్లి ప్రాంతంలో నిర్మించిన 1024 ఇళ్లలో, సోనియానగర్‌లో నిర్మించిన 1088 ఇళ్లలో సంబంధిత లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గృహప్రవేశాలకు సంబంధించి ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావులతో కలిసి చర్చించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 95 వేల టిడ్కో ఇళ్లలో గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, ఫిబ్రవరినెల ప్రారంభ సమయానికి ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేపడతామన్నారు. టిడ్కో లబ్ధిదారులకు సుమారు రూ.10లక్షల విలువైన ఆస్తిని జగనన్న కానుకగా ఇవ్వడం దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయలేని మహోత్తర కార్యక్రమమన్నారు. కార్యక్రమంలో టిడ్కో ఈఈ జ్యోతి, డీఈఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల ప్రయోగానికి గుర్తింపు

- జాతీయస్థాయి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు కంచరాం విద్యార్థులు



విద్యార్థులు, గైడ్ టీచర్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం వసంతకుమార్



కాంతికి సంబంధించి ప్రయోగం చేస్తున్న విద్యార్థులు

రాజాం సిటీ: గైడ్ టీచర్ మార్గదర్శకత్వంలో రెండేళ్లుగా ప్రయోగాలు చేస్తున్న వారి కృషి ఫలించింది. ఈ మేరకు కేంద్రప్రభుత్వం జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్, స్టూడెంట్ సైన్స్ విలేజ్-వర్క్‌షాప్‌కు ఎంపికై శభాష్ అనిపించుకున్నారు. ఈ నెల 17 నుంచి 20 వరకు హర్యానా రాష్ట్రంలోని 'ట్రాన్స్‌లేషనల్ హెల్త్‌సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ వేదికగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న 'ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్'కు రాజాం మండలంలోని కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు పెనుబోతుల సౌజన్య, పిల్లా శిరీష, పోతల చరణ్, బార్నాన దినేష్, పైల సత్యవతిలు ఎంపికయ్యారని భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పండూరు వేణుగోపాల్ తెలిపారు. జాతీయస్థాయి కార్యక్రమం అమృత్‌కాల్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ పబ్లిక్ అవుట్‌రీచ్ ప్రధానాంశంగా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా స్టూడెంట్స్ సైన్స్ విలేజ్‌లో నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ అక్షరాస్యత, క్లిష్టమైన ఆలోచనలు అనే అంశాలపై జరగనున్న వర్క్‌షాపులో కంచరాం పాఠశాల విద్యార్థులంతా పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయిలో జరగనున్న కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ డీఈఓ పి.బ్రహ్మాజీ, హెచ్‌ఎం వీవీ వసంతకుమార్, సిబ్బంది అభినందించారు.

గత అనుభవాల దృష్ట్యా ఎంపిక..

విద్యార్థులు పాఠశాలలో గతంలో చేసిన ప్రయోగాల దృష్ట్యా ఎస్‌సీఈఆర్‌టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) డైరెక్టర్ నేరుగా కంచరాం పాఠశాల విద్యార్థులను జాతీయస్థాయికి ఎంపికచేశారు. విద్యార్థులు చేపట్టిన ప్రయోగాలు ఉన్నతాధికారులను ఆకట్టుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పాఠశాలలను ఎంపిక చేశారు. జిల్లాలో రెండు పాఠశాలలకుగాను కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో కాంతికి సంబంధించి ప్రయోగాలు, సంప్రదాయ పద్ధతిలో చిరుధాన్యాల పాడితయారీని విద్యార్థులు ప్రయోగాల ద్వారా నిరూపించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు.

కేఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ప్రారంభం



పోటీ పరీక్షల ప్రిపరేషన్ పుస్తకాలను అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ కాంతారావు

విజయనగరం అర్బన్: యువతకు పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కేఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని తోటపాలెంలో ప్రారంభించామని ట్రస్ట్ చైర్మన్ బి.కాంతారావుయాదవ్ అన్నారు. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, యువత పోటీపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. అనంతరం కరెంట్ అఫైర్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దువ్వి హరీష్, బి.కిరణ్‌రమణ పాల్గొన్నారు.

సేవాదృక్పథం కలిగిన వైద్యులకు గుర్తింపు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



సిటిస్కాన్ మిషన్ రూమ్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి

విజయనగరం ఫోర్ట్: సేవా దృక్పథం కలిగిన వైద్యులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆధునాతన సిటి స్కానింగ్ మిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్యులు కేవలం వ్యాపార దృక్పథం కాకుండా సేవానిరతి జోడించి సేవలందించాలని సూచించారు. తిరుమల ఆస్పత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులో ఉండడంతో జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.డి తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణకాంతి, సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ మహేష్, డాక్టర్ శరత్‌కుమార్‌పాత్రో, డాక్టర్ పీఎస్‌వీ రామారావు, తదితరులు పాల్గొన్నారు.